నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
ఆదివారం
1,జూన్,2025

# కామ్రేడ్ కోట వెంకన్న మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

**గరిడేపల్లి- నవభూమి:**కమ్యూనిస్టు నాయకులు, కామ్రేడ్ కోట వెంకన్న మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు అని సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య అన్నారు. ప్రమాద శాత్తు ఈ రోజు గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామం లో మరణించిన కామ్రేడ్ కోట వెంకన్న భౌతిక దేహాన్ని సందర్శించి ఎర్రజెండా ను అవతనం చేసి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం లో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటం లో పని చేసిన అనంతు నారాయణ వారసుడిగా పార్టీ లో పనిచేస్తూ అన్ని విధాలుగా తోడ్పాటు అందించినారని ఆయన అన్నారు. వారి మృతి పార్టీ కి తీరని లోటు అని వారి ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, సిపిఐ గ్రామ కార్యదర్శి పోకల ఆంజనేయులు , పంగా గోవిందు, షేక్ పీర్ సాబ్,పోకల నరసింహారావు, షేక్ నబి సాబ్ నందిపాటి చిన్న కాశయ్య, పసుపులేటి లక్ష్మయ్య, బందారు నాగయ్య, దాసరి లక్ష్మయ్య, దాసరి శీను, ఆకుల శ్రీను,ఈదా సైదులు, చిక్కుల్ల శంకర్, %ూాళీ% మండల అధ్యక్షులు పంగ సైదులు, మెండే లింగరాజు, ముల్లకోటయ్య, ముళ్ళ వెంకన్న, మెండే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## రెవ.తలకప్పల దయాకర్ సువార్త దంపతులకు 29వ వివాహాది శుభాకాంక్షలు



**పెన్‌పహాడ్ ప్రతినిధి 31 మే ( నవభూమి):** గరిడేపల్లి మండల కేంద్రం కీతవారిగూడెం గ్రామం బేతెల్ ప్రార్ధన మందిరం హుజూర్‌నగర్ నియోజకవర్గం పాస్టర్స్ పెలోషిఫ్ చైర్మన్ బేతెల్ ఇవాంజికల్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు రెవ. తలకప్పల దయాకర్ సువార్త దంపతులకు 29వ వివాహాది వార్షికోత్సవం సందర్బంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. మేసా దేవసహాయం కేక్ కట్ చేసి, స్విట్స్ పంచిపెట్టినారు అనంతరం శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ వారికి వివాహాది శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ నిగర్వి స్నేహశీలి మృధుస్వభావి గొప్ప దైవజనులు అనీ ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు రెవ. అన్నేపాక రవికాంత్, సూర్యాపేట జిల్లా సెక్రటరీ రెవ. మాతంగి పీటర్,హుజూర్‌నగర్ సెక్రటరీ రెవ. పాతకోటి దేవదానం, హుజూర్‌నగర్ మండల పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు పాస్టర్.హానోక్ పీటర్, ఉటుకూరి రాజు,రెవ గుగులోత్ రవి నాయక్, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ కొత్తపల్లి జోసెఫ్,బండారు సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుండాలమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవాలు

### హైదరాబాద్ బోనాల పండుగను తలపించే జాతర



**గరిడేపల్లి-నవభూమి:** మండల కేంద్రమైన గరిడేపల్లిలో గుండాలమ్మ మిట్టలో గల గుండాలమ్మ తల్లి దేవాలయం ప్రాంతం దివ్యభక్తి వాతావరణంలో శ్రీ గుండాలమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధతో నిర్వహించారు. హైదరాబాద్‌లో జరిగే బోనాల పండుగకు దీటుగా, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని గ్రామం అంతటా ఊరేగింపుగా వెళ్లి తల్లికి నైవేద్యం సమర్పించారు.ఉదయం నుండి ఆలయంలో జరిగిన సహస్రనామార్చన, ప్రత్యేక పూజలు, హోమాలు ఆలయ శోభను మరింత పెంచాయి. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. భక్తులు దారితీరన భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపును ఆస్వాదించారు. మంగళ వాయిద్యాలు, డప్పుల మోత, ప్రభల బండ్లు, మహిళా కోలాటాలతో పెద్ద ఎత్తున ఊరేగింపు మరింత వైభవంగా కన్నుల పండుగగా గ్రామం మంగళమయం అయింది.పండుగ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాదిమంది భక్తులు పాల్గొని భక్తిపూర్వకంగా తల్లి ఆశీస్సులు పొందారు. కోరికలు తీర్చే ఆరాధ్య దైవంగా భక్తుల గుండెల్లో స్థానం సంపాదించుకున్న గుండాలమ్మ తల్లి ఉత్సవాలు బోనాల జాతర గరిడేపల్లి గ్రామానికి ప్రత్యేకతను చాటుతూ, గ్రామీణ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతికగా నిలిచాయి. గ్రామంలోని శివాలయం, రామాలయం, బ్రహ్మంగారి ఆలయంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవం



**గరిడేపల్లి-నవభూమి:** పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గరిడేపల్లి గ్రామంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం గురించి అవగాహన కల్పించడం జరిగింది ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి డాక్టర్ వి నరేష్ గారు మాట్లాడుతూ ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు మరియు అదేవిధంగా పొగాకు వలన కలిగే దుష్పరిణామాల గురించి వివరించడం జరిగింది.ముఖ్యంగా పొగాకు వలన నోటి క్యాన్సర్ ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. బీడీ సిగరెట్ తంబాకు పాన్ గుట్కా లకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెండం వీరయ్య గారు పి హెచ్ ఎన్ శారద రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ గారు సూపర్వైజర్ అంజయ్యగౌడ్ ఫార్మసిస్ట్ కృష్ణ,సెక్రటరీ నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు కవిత ,అంజలి ,బాలకృష్ణ,ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 31 :**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని. ఎనిమిదో వార్డుకు చెందిన ఒంటెద్దు సాయికుమార్ ఇటీవల ప్రమాదంలో మరణించిన శనివారం మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని సహాయం చేయగా అట్టి డబ్బులను కాంగ్రెస్ ఎనిమిదో వార్డ్ అధ్యక్షులు సామల సుధాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరితోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సామల రాజిరెడ్డి, గంగాదేవి మహేష్, తంతరపల్లి భానుచందర్, శివారెడ్డి తదితరులు ఉన్నారు.



### రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు

# పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

◆ **జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.అమర వీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదిక ను పూలతో అందంగా అలంకరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారుపోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ ఆశోక్ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో




ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరిశీలించారు. స్టేజి స్టాల్స్ ఏర్పాట్లకు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వి అప్పారావు, %ఖతీ ంంజూ% నరసింహ చారి ఎస్సీ కార్పొరేషన్ ఎడి శ్రీనివాస్ నాయక్ మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీశ్ రెడ్డి డి టి డి ఓ శంకర్ కార్యాలయ సుదర్శన్ రెడ్డి డిప్యూటీ సీఈవో శిరీష బీడబ్ల్యువో నరసింహారావు మిషన్ భగీరథ ఇంజనీర్లు అరుణాకర్ రెడ్డి శ్రీనివాస్ రాజశేఖర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు డిపిఓ యాదయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రయోగశాల నుండి రైతుల వద్దకు వ్యవసాయ శాస్త్రవేత్తలు





**మిర్యాలగూడ నవభూమి, మే 31::** మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రయోగశాల నుంచి భూమికి అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 29 నుంచి జూన్ 12 వరకు రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు, కేవికే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు బృందాలుగా ఏర్పడి గ్రామాలలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ మాట్లాడుతూ వానకాలంకి అనువైన పంటలు, అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, ఎరువుల యాజమాన్య పద్ధతలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, భూసార పరీక్షలు, డ్రోన్ వినియోగం, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అలాగే నేరుగా విత్తే వరి సాగు గురించి వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. తదుపరి ప్రస్తుతం రైతులు ఒకే పంటపై ఆధార పడకుండా ఇతర మార్గాలైన పట్టు పరిశ్రమపై మొగ్గు చూపాలని కోరారు. అలాగే భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయం పైన ఆధారపడి ఉందని కావున వ్యవసాయంలో తీసుకువచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకమని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎఎఆర్ఎం హైదరాబాద్, ప్రిన్సిపాల్ సైంటిస్టు డాక్టర్ జిఆర్.రామకృష్ణమూర్తి మాట్లాడుతూ భారత జనాభా రోజు రోజుకి పెరిగిపోవడం వలన ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను సబ్సిడీలను అందిస్తుందన్నారు. రైతులు అందరూ కేవలం ఒకే పంటపై ఆధార పడకుండా సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా వరితో పాటు, కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్లు, పశువులు, చేపల పెంపకం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.

కార్యక్రమంలో హైదరాబాద్ ఎన్ఎఎఆర్ఎం సైంటిస్టు డాక్టర్ యామిని మాట్లాడుతూ హానికర పురుగుమందులు, ఎరువులను వాడకుండా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా వ్యవసాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షఫీ, 40 మంది రైతులు పాల్గొన్నారు.

# అధికారుల సేవలు అభినందనీయం..

**భూపాలపల్లి-నవభూమి :**అధికారుల సేవలు అభినందనీయమని అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషి తోనే సరస్వతి పుష్కరాలు విజయవంతం అయ్యాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతి పుష్కరాలు డే ఆఫ్ థాంక్స్ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ%ొ%. పుష్కరాలు ఘనంగా నిర్వహించాలన్న ముఖ్యమంత్రి అలోచన మేరకు జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు నిర్విరామంగా కష్ట పడ్డారని తెలిపారు. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తేనే అది అమలు అవుతుందని నిరూపించారని, పుష్కరాలు వల్ల ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినట్లు తెలిపారు.2027 లో రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సరస్వతి పుష్కరాల' నిర్వహణను ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుని నిర్వహించినట్లు తెలిపారు. పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం 40 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నిజానికి పుష్కరాల నిర్వహణ అంత తేలిక కాదని, ఏ చిన్న పొరపాటు జరిగినా, నిర్లక్ష్యంగా ఉన్నా జరిగే నష్టం అంతా ఇంతా కాదని పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లో ఉంది పనులు చేయడానికి ఆటంకం ఏర్పడింది, అయినా ఇంజినీరింగ్ అధికారులు పనులను.పూర్తి చేశారని అభినందించారు. మనకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉంది అయినా మీరంతా కష్టపడి ఒకరికొకరు సమన్వయం చేసుకుని%ొ% ఒక టీం వర్క్ లా పనిచేసి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించారని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి%ొ% ఆ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకున్నారంటే అందుకు కారణం మీరేనని, మీరు పడిన శ్రమ మీరు చూపిన చొరవ విజయానికి కారణం అయ్యాయ న్నారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ మార్గ నిర్దేశనంలో 33 శాఖలకు చెందిన అటెండర్ నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ మూడు నెలలు చాలా కష్టపడ్డారని, పుష్కరాలను విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.భద్రత, నీటి సరఫరా, అన్నదానం, మెడికల్ సౌకర్యాలు, శౌచాలయాలు, విద్యుత్, పారిశుధ్యం, మీడియా కవరేజి ఇలా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేశారన్నారు. యంత్రాంగం కృషి వల్లే తెలంగాణలో తొలిసారిగా కాశీ పండితుల చేతుల మీదుగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహించిన “సరస్వతి నవరత్న మాలా హారతి“ కార్యక్రమం మొత్తం పుష్కరాలకే ప్రధాన ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ పుష్కరాల ద్వారా ఆర్టీసీకి సుమారు 10 కోట్ల ఆదాయం వచ్చిందని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశాన్ని వినియోగించుకొని లక్షలాది మంది సోదరీమణులు పుష్కరాలకు విచ్చేశారని అన్నారు. 12 రోజుల పాటు దాదాపు 9 వేల ట్రిప్పులు బస్సులు నడిచాయని తెలిపారు. కొందరు సరస్వతి పుష్కరాలు విజయవంతం కాకుండా చేయాలని కుట్రలు పన్నారని, చిన్న చిన్న అంశాలను భూతద్దంలో చూపించే ప్రయత్నం చేశారని, అయినా భక్తులు అవన్నీ ఏమి పట్టించుకోకుండా లక్షలలో



పుష్కర స్నానాలు చేశారని అన్నారు. మీడియా మిత్రుల సహకారం గురించి ఈ రోజు ప్రత్యేకంగా చెప్పుకోవాలని, ఎప్పటి కప్పుడు పుష్కరాలకు సంబంధించిన సమాచారాన్ని భక్తులకు తెలియజేసి విజయవంతంగా కావడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ సహకారం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు. స్వచ్ఛంద సంస్థల కృషి ప్రశంసనీయం. వారికి ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఇది మొదటి అడుగు మాత్రమేనని రానున్న గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ విషయంలో అసలు రాజీ పడబోమని, ఈ పుష్కరాల్లోని లోటుపాట్లను గుర్తించి అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని అన్నారు. ముఖ్యంగా యంత్రాంగం యొక్క పాత్ర చాలా కీలకమని ప్రభుత్వం మీ వెంట ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందించారుకాళేశ్వరానికి వెళ్లే జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో కాళేశ్వరం, ఇతర ప్రాంతాల్లో కొత్త బస్సు డిపోల నిర్మాణానికి శ్రీకారం చుడతామని అన్నారు. ఓవైపు అభివృద్ధి%ొ% మరోవైపు సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే తొలిస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే ఉచిత బస్సు, 200 లోపు యునిట్లు ఉచిత విద్యుత్, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి లాంటి అనేక ప్రతిష్ఠాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామని, అయినా%ొ% కొందరు పనిగట్టుకొని మేం ఏమి చేయడం లేదంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ పుష్కరాల స్ఫూర్తితో అధికారులు మరింత జోష్ తో%ొ% టీం వర్క్ తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆలోచనలు, ప్రాధాన్యాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అభినందించారు. ప్రమాదంలో మరణించిన కొమరవెల్లి గ్రామస్థులకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే వడదెబ్బకు గురై మరణించిన పారిశుధ్య కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ%ొ% సరస్వతి పుష్కరాలను బ్రహ్మాండంగా నిర్వహించిన యంత్రాంగం యొక్క కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి విజయానికి తోడ్పడ్డారని తెలిపారు.

## డ్రగ్స్ నిర్మూలన సామాజిక బాధ్యత



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:-**డ్రగ్స్ నిర్మూలించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం లో డ్రగ్స్ నిర్మూలన అవగాహన పోస్టర్ ను జిల్లా ఎస్పి నరసింహ అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్, గంజాయి అనేవి వినాశకాలు, ఇవి యువత జీవితాలను నాశనం చేస్తున్నాయి అని అన్నారు. మన సమాజం నుండి వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమంలోఅదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్న కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు,సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఐటి కోర్ ఆర్.ఎస్.ఐ రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు నరేంద్ర మోడీ



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 31:**రైతుల పండిస్తున్న పంటలకు దేశవ్యాప్తంగా మద్దతు ధర పెంచి రైతు బాంధవుడు గా మోడీ చరిత్ర సృష్టించారని బిజెపి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సురకంటి భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో శనివారం బిజెపిమండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ రైతుల పండిస్తున్న వరి ,వేరుశనగ, సోయాబీన్ పంటలకు మద్దతు ధర పెంచిన నేపథ్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వారు హాజరై పార్టీ శ్రేణులతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో వచ్చాక రైతుల పక్షాన నిలబడుతూ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు. కాగా మరోసారి వరి పండించే రైతులకు క్వింటాలకు 69 రూపాయలు పెంచి మరోసారి రైతుల పక్షాన బిజెపి ప్రభుత్వం ఉందని తెలియజేశారని వారు అన్నారు. యూరియా పై సబ్సిడీ అందజేస్తూ రైతు లకు మద్దతుగా బిజెపి ప్రభుత్వం నిలుస్తుందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో వీరితోపాటు పట్టణ బిజెపి అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్, జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బసవలింగం, మాజీ సర్పంచ్ నోముల గణేష్ ,నాయకులు ప్రభాకర్, వెంకట్ రెడ్డి, ముద్దం హరీష్, లింగస్వామి ,లచ్చమయ్య ,చంద్రహాస్ ,శ్రీనాథ్ ,మల్లేష్, రమేష్, తదితరులు ఉన్నారు.

## ఒకే నెలలోనే 3 నెలల రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

### జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి



**జనగామ నవభూమి ప్రతినిధి మే 31:**రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన రేషన్ కార్డుల లబ్ధిదారులకు మూడు నెలల గ్రాసాన్ని ఒక్క జూన్ మాసంలోనే సన్న బియ్యం పంపిణి చేయనున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారిణి సరస్వతి తెలిపారు.జిల్లాలో జూన్,జూలైలతో పాటు ఆగస్టునెలను కలపి మూడు నెలల సన్నబియ్యం రేషన్ను అంది స్తున్నందున రేషన్ కార్డు లబ్ధిదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు.సంబంధితలబ్ధిదారులుజూన్1టవ తేదీ నుండి 30వ తేదీ లోపు సంబంధిత రెషన్ షాపుల ద్వారా పొందాల్సిందిగా జిల్లా సివిల్ సప్లై అధికారిణి తెలియజేశారు.

## డాక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

**జనగామ నవభూమి ప్రతినిధి మే 31:**ప్రజల ఫిర్యాదులను పరిష్కరించేందుకు డాక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు హనుమ కొండ డివిజన్ పోస్టల్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల ఫిర్యాదులను జూన్17న మధ్యాహ్నం 3 గంటలకు గూగుల్ మీట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా పరిష్కరించేందుకు ప్రజలు ఫిర్యాదులను ఒక పోస్టల్ కవర్లో కె. శ్రీకాంత్, అసిస్టెంట్ డైరెక్టర్,పోస్ట్మాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్, హైదరాబాద్ - 500001 చిరునామాకు జూన్ 6వ తేదీ లోపు పంపగలరన్నారు. కవర్ 50వ డాక్ అదాలత్ అని తప్పక వ్రాయవలసి ఉంటుందన్నారు. ఈఅవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విత్తన దుకాణాలు తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ అధికారి

**మిర్యాలగూడ నవభూమి, మే 31:-** మిర్యాలగూడ మండలం పరిధిలోని కిసాన్ సీడ్స్ రైతు మిత్ర సీడ్స్ కొన్ని పట్టణ పరిధిలోని విత్తన దుకాణాలను శనివారం ఇంటర్నల్ స్క్వేర్స్ టాస్క్ ఫోర్స్ ఆఫీసర్ వై.గిరిప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు తమ దుకాణాలలో రేట్ల పట్టిక స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు అన్నీ విధిగా నిర్వహించాలని రైతులకు విక్రయ రసీదు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని కోరారు. ఆయన వెంట మిర్యాలగూడ



నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ ఆదివారం 1,జూన్,2025



## ఘనంగా దేవాలయ నిర్మాణ భూమి పూజ

**మహాముత్తారం మే31 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెంలో శ్రీ హేమ సాత్ మహారాజ్ ఆలయ ఆవరణలో శ్రీశ్రీ బూనీల సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణంకు ఘనంగా భూమి పూజ చేయటం జరిగింది. శ్రీ హేమ సార్ మహారాజ్ ఆలయ వంశంపారంపర్య పూజారులు శ్రీ రామ్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవ సాంప్రదాయ శాశ్వతంతో బ్రహ్మశ్రీ సముద్రం రామాచార్యులు, సముద్రాల రమేష్ ఆచార్యులు, సముద్రాల కరుణాకరాచార్యులు కాటూరి వంశీకృష్ణ చార్యుల కరకమలాలచే తండావాసులు గ్రామస్తుల సమక్షంలో ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ నిర్మాణమునకు స్థపతి శ్రీ శ్రీధర్ బాబు గారి స్వహస్తములచే పనులు ప్రారంభించడం జరిగింది. బోర్లగూడెం పరిసర గ్రామాల ప్రజలు సుదీర్ఘకాలంగా వేచి చూస్తున్న ఆలయ నిర్మాణం పనులు ప్రారంభం జరగడం ఈ ప్రాంత వాసుల్లో ఆనందం నెలకొంది. బోర్లగూడెం బాలాజీ తండాలోని పురుషులు మహిళలు అధిక సంఖ్యలో మంగళ హారతులతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ అజ్మీర ఫూల్ సింగ్ నాయక్, ఉపాధ్యక్షులు లావుడే రామ్ సింగ్ నాయక్, మాలోత్ నర్సాం నాయక్. కోశాధికారి భూక్య రాంలాల్ నాయక్, బాలాజీ భజన మండలి అధ్యక్షుడు భూక్య బాలు నాయక్ , ప్రచార కార్యదర్శి లౌడియా రమేష్ నాయక్ అజ్మీర రాజు నాయక్ వాడియా సంతోష్ లావుడియా రవి లౌడియా వెంకట్రామ్మ, భూక్య దేవ్ సింగ్ హట్కర్ బౌసింగ్, భూక్య సారయ్య నాయక్ అట్కర్ రఘునాయక్. భూక్య పెద్ద రామ్ సింగ్ నాయక్, అజ్మీరా ధరమ్ సింగ్ నాయక్, గ్రామస్తులు సూరెడ్డి నరసింహారెడ్డి, టాగూర్, అందె భాస్కరాచారి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్ల పరిశీలన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మే 31:** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జూన్2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా జెండా ఆవిష్కరణ, వేడుకలు, ప్రముఖులు, మీడియా అతిథుల కోసం ఏర్పాటు చేసే సీటింగ్ గ్యాలరీ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. డయాస్ అలంకరణ మైక్, స్పీకర్స్ను తాగు నీరు తదితరాలపై పలు సూచనలు చేశారు. ఈమేరకు పోలీసులగౌరవ వందనం,బ్యాండ్ బందోబస్తుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలుఅట్టహాసంగా జరిగేలాగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈపరిశీలనలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరామ్ ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్ రావు, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏవో మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 31 :** పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి పొగాకు రహితసమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి కోరారు. పురపాలక కేంద్రంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య కేంద్రం నుండి పొగాకు వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పొగాకు వాడకం వల్ల వచ్చే అనర్థాలను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు పొగాకు ఉత్పత్తులు వాడడం ద్వారా ఎన్నో రకాల వ్యాధులకు గురి కావడమే కాకుండా క్యాన్సర్ల బారిన పడుతున్నారని ఆమె అన్నారు. యువత ఎలాంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా వారు జీవితాలను మసకబారక్కుండా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతిరెడ్డి సూపర్వైజర్లు అరుంధతి, శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్ బాబు, బేగ్, వాణి, నాగమణి ,లత, జానకి తదితరులు ఉన్నారు.


## సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి. శ్రీనివాస్

**మహబూబాబాద్ టౌన్ మే 31, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అల్పసంఖ్యాక వర్గాలు (ముస్లిములు, క్రైస్తవులు, బౌద్ధులు, సిక్కులు, జైనులు, పార్శీలు)కు చెందిన అర్హత కలిగిన అభ్యర్థుల నుండి సి.ఎం. ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా అమెరికా, ఆస్ట్రేలియా, యూకే, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్, సింగపూర్ వంటి దేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా డాక్టోరల్ స్టడీస్ కొనసాగించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025 జనవరి 1 నుండి జూన్ 30, 2025 మధ్య (స్ప్రింగ్ సీజన్ 2025) అడ్మిషన్ పొందిన అర్హత కలిగిన అభ్యర్థులు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్లైన్లో సమర్పించిన దరఖాస్తు మరియు జతచేయవలసిన పత్రాలను మహబూబాబాద్లోని జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో సమర్పించాలి. దరఖాస్తుదారుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉండాలి. ఈ పథకం కింద ఎంపికైన ప్రతి విద్యార్థికి రూ. 20 లక్షల స్కాలర్షిప్/ఆర్థిక సహాయం రెండు విడతలలో చెల్లించబడుతుందని, అలాగే విమాన ప్రయాణ ఖర్చుల కోసం గరిష్టంగా రూ. 60,000 వరకు చెల్లించబడుతుందని ఆయన తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తులు జూన్ 1, 2025 నుండి జూన్ 30, 2025 సాయంత్రం 5:00 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఆన్లైన్లో సమర్పించిన దరఖాస్తు మరియు పత్రాలను మహబూబాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయంలో జులై 31, 2025 వరకు సమర్పించాలి. మరిన్ని వివరాల కోసం జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్ %ఖీ%-17, మహబూబాబాద్లో లేదా ఫోన్ నంబర్ 9182540680 ద్వారా సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**వాజేడు మే 31 నవభూమి :-** వాజేడు పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య సిబ్బందితో పొగాకు వ్యతిరేకత దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహనపై ర్యాలీ నిర్వహించారు. అమానవహారం ధూమపానం – ఆరోగ్యానికి హానికరం,ఆకర్షణీయమైన ప్రకటనలు వద్దు, మంచి ఆరోగ్య అలవాట్లు ముద్దు,ఆరోగ్యం ఒక సంపద పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండండి దీర్ఘకాలిక వ్యాధులు మరియు క్యాన్సర్ల బారిన పడకుండా ఉండాలని,పొగాకు రహిత సమాజం కొరకు అందరూ భాగస్వామ్యులు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మహేందర్,తరుణ్ హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ, హెచ్ఎస్ కోటి రెడ్డి, హెచ్వి తిరుపతి, చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్ ఏఎన్ఎం సత్య నాగవేణి, ఛాయాదేవి, రాజేశ్వరి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులకే సంక్షేమ పథకాలు అందాలి




**సూర్యాపేట-నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకే అందాలని, ఎట్టి పరిస్థితుల్లో అనర్హులను ఎంపిక చేయవద్దని వ్యవసాయశాఖ మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో మంత్రులు నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డితో కలిసి వ్యవసాయం, భూభారతి, ఇరిగేషన్, ఇందిరమ్మ ఇళ్లపై ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి తుమ్మల మాట్లాడారు. దరి సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాను సర్వతోముఖాభివృద్ధి చేయాలన్నారు. నల్లగొండ జిల్లా వ్యవసాయం, రాజకీయాలకు ఎంతో ప్రాధాన్యం ఉందని అన్నారు. ఎస్-ఎల్బీసీ పూర్తయితే గ్రావిటీ ద్వారా నీటిని తీసుకోవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలులో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారులు వెంటనే కలెక్టర్లకు తెలపాలన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లా ల్లో ఏఈవోల కొరత ఉందన్నారు. నల్లగొండ జిల్లాకు అదనంగా ఏఈవోలు కావాలని మంత్రి వెంకట్రెడ్డి చేసిన విజ్ఞ ప్తి మేరకు ఏఈవోలను నియమించుకునే అధికారం కలెక్టర్ల కు ఇచ్చామని, వెంటనే అవసరమైనంత మంది ఏఈవోల ను నియమించుకుని అనుమతి కోసం ప్రభుత్వానికి నివేది క పంపాలన్నారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకల ను ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో వరి పంట సా గును తగ్గించి ఆయిల్పాం సాగును ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 10వేల ఎకరాల్లో ఆయిల్పాం సాగవుతోందన్నారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లాల మధ్యలో ఆయిల్పాం ఫ్యాక్టరీని ప్రారంభిస్తామన్నారు. పారదర్శక పాలన అందించాలి : మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డిరెవెన్యూ, పోలీసశాఖల్లో అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా పేదలకు పారదర్శకమైన, అవినీతి రహిత పాలన అందించాలని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి అన్నారు. గత పదేళ్లలో అధికారుల అలసత్వం, అవినీతి ఎక్కువగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటన్నంటినీ విడనాడాలని హెచ్చరించారు. రీజనల్ రింగ్ రోడ్డుకు రూ. 22 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. యాసంగిలో ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నా రు. గత ఏడాదితో పోలిస్తే 20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు చేశామన్నారు. రైతులు పండించిన సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మిల్లర్ల ద్వారా కస్టమ్ మిల్లింగ్ చేయించి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డులోని ప్రతీ ఒక్కరికి ఆరు కిలోల చొప్పుల న ఉచితంగా అందిస్తున్నామన్నారు. గతంలో రేషన్ కార్డులు ఇవ్వకుం డా ప్రజలను ఇబ్బందుల కు గురి చేశారని, ప్రస్తుతం అడిగిన ప్రతీ ఒక్కరి కి రేషన్కార్డు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నా రు. రాను న్న ఐదేళ్లలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనుల్లో జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. డెన్మార్క్ నుంచి ప్రపంచంలోనే అత్యంత అత్యాధునిక టెక్నాలజీ తీసుకువచ్చి హెలీకాప్టర్ ద్వారా సర్వే చేయించి త్వరలోనే పనులు ప్రారంబిస్తామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పిలాయిపల్లి, బునాదిగానికాల్వ, ధర్మారెడ్డిపల్లి ప్రాజెక్టుల కోసం రూ. 500 కోట్లు, డిండి ప్రాజెక్టు కోసం రూ. 1,500 కోట్లు మంజూరు చేశామని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఉదయసముద్రం ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. త్వరలో నే ఆ పనుల ను కూడా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ఫేస్-3 ద్వారా తుంగతుర్తి నియోజకవర్గానికి నీళ్లు తీసుకువస్తామన్నారు. నాగార్జునసాగర్ ఎత్తిపోతల, నెల్లికల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి అన్ని ప్రాజెక్టులకు ఆయకట్టు ప్రణాళికలను సిద్ధం చేసి నీటి విడుదల విషయాలను ముందే ప్రకటిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో పూడిక పేరుకుపోయిందని, త్వరలో అన్ని ప్రాజెక్టుల్లోని పూడిక తీత పనులు ప్రారంభించి ప్రాజెక్టుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో మొదలు పెట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేస్తామని, నిధులు అవసరమైతే ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, తదితర పథకాలకు అర్హులను ఎంపిక చేయాలని ఆదేశించారు. పథకాల అమలులో ఎవరైనా అనర్హులు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సూర్యాపేటలో ఉన్న అటవీ భూములను రక్షించాలని అదే విధంగా అటవీ భూములు పచ్చదనంగా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఆర్అండ్బీ, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులపై ఉందని ఆర్అండ్బీ, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో లేకపోయినా పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇస్తుండటంతో ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా వేలాది మంది యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాసంగిలో 12లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో రహదారుల నిర్మాణాలకు ఇప్పటికే రూ. 1,700కోట్లు మంజూరు చేశామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా అగ్రభాగాన నిలిచిందన్నారు. గతంతో పోలిస్తే యాసంగిలో 2లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా రైతులు పండించారన్నారు.

# సాగుకు సన్నద్ధం



**నల్లగొండ-నవభూమి:** రోళ్లు పగిలే ఎండలు కాయాల్సిన రోహిణీ కారె _కు ముందే అనూహ్యంగా తొలకరి వాన పలకరించడంతో రైతులు మురిసిపోయారు. నైరుతి పవనాలు ముందస్తుగానే ప్రవేశించడంతో ముందస్తు వానలు పడుతున్నాయి. వాతావరణం చల్లబడి ప్రతిరోజూ చిరుజల్లులు కురుస్తుండడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆరుతడి పంటల సాగుకు దుక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. రైతులు సంప్రదాయకంగా విశ్వసించే మృగశిర కార్తె సైతం జూన్ 8న ప్రవేశించనుండడం, ఇప్పటికే వానలు బలంగా కురుస్తుండడంతో ఈ వారం తర్వాత ఆరుతడి పంటలకు విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని మెట్టప్రాంతాల్లో ప్రధానంగా పత్తి, కంది, జొన్న సాగుచేసే భూములను విత్తనాలు వేయడానికి అనుకూలంగా దుక్కులు దున్ని సిద్ధం చేసుకున్నారు. మరోవైపున విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఈ వానాకాలం సీజన్లో 7.94లక్షల ఎకరాల్లో పత్తి, 27వేల ఎకరాల్లో కంది, 37వేల ఎకరాల్లో జొన్న, పెసర, సజ్జ వంటి ఇతర ఆరుతడి పంటలు సా గు చేసేందుకు రైతులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వానాకా లం సీజన్ ముందస్తుగానే మొదలవుతుండడంతో వ్యవసాయాధికారులు సైతం అప్రమత్తమయ్యారు. జిల్లాలో పత్తి సాగు నిమిత్తం ప్రభుత్వం ధ్రువీకరించిన 20 కంపెనీలకు చెందిన 19.75 లక్షల పత్తి విత్త న ప్యాకెట్లు (ఒక్కో ప్యాకెట్ 450 గ్రాములు) అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా 2,254 క్వింటాళ్ల కంది విత్తనాలు, మరో 3వేల క్వింటాళ్ల ఇతర విత్తనాలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కడా విత్తనాల కొరత లేదని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. పత్తి సాగుచేసే రైతులు సైతం ఇప్పటికే స్థానిక డీలర్ల వద్ద, ఏపీలోని గుంటూరు, మాచర్ల ప్రాంతాల్లోని డీలర్ల నుంచి అదేవిధంగా మహబూబ్నగర్ జిల్లాలోని భూత్పూర్, గద్వాల ప్రాంతాలలోని డీలర్ల నుంచి విత్తనాలు కొనితెచ్చుకొని సిద్ధంగా పెట్టుకున్నారు. జూన్ నెలకు సంబంధించి అవసరమైన 57,569 మెట్రిక్టన్ను ల యూరియా, 52,860 మెట్రిక్ టన్నుల కాంపె _క్స్ ఎరువులు, 14,317 మెట్రిక్టన్నుల ఇతర ఎరువులు సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయాధికారులు తెలిపారు. వచ్చే ఆరునెలలకు అవసరమైన ఎరువులు బఫర్ స్టాక్లో ఉన్నాయని రైతులెవరూ ఎరువుల కోసం ఇబ్బందిపడాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నారు. బోరు బావుల కింద నారుమళ _ సిద్ధం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్లో 12.35 లక్షల ఎకరాల వరి సాగవుతుందని అంచనావేశారు. ఇందులో నాగార్జునసాగర్, మూసీ, కాళేశ్వ రం, ఎస్ఆర్ఎస్పీ రెండోదశ కింద దాదాపు 8లక్ష ల ఎకరాలు సాగయితే, మిగిలిన 4.35లక్షల ఎకరాలు బోరుబావుల కింద, చెరువుల కింద సాగవుతుంది. ప్రాజెక్టుల కింద ఆగస్టు వరకు సాగు కు సమయం ఉండగా, బోరుబావులకింద సాగు చేసే రైతులు నారుమళ్లు సిద్ధం చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో వరిసాగుకు 2.70లక్షల క్వింటాళ్ల వరివిత్తనాలు అవసరమవుతాయని, ప్రస్తుతం 66వేల క్వింటాళ్ల వరి విత్తనాలు అం దుబాటులో ఉన్నాయని, రైతులకు కొరత లేకుం డా వరివిత్తనాలందించేందుకు ఏర్పాట్లు చేశామని వ్యవసాయాధికారులు పేర్కొం టున్నారు.

# జూన్ నెలలో ఒకేసారి 3 నెలల రేషన్



**జగిత్యాల-నవభూమి:** ఒకేసారి మూడు నెలల (జూన్, జూలై, ఆగస్టు)కు సంబం ధించిన రేషన్ బియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చింది. జూన్ ఒకటి నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే మన రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో కొంత ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. క్షేత్ర స్థాయిలో వచ్చే సమస్యలను అధిగమించి మూడు నెలల కోటా ఒకే సారి ఇచ్చేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తు న్నారు. ఈ విషయమై కలెక్టర్ సత్య ప్రసాద్, అడిష నల్ కలెక్టర్ (రెవెన్యూ) బీఎస్ లత, పౌర సరఫరాలశాఖ అధికారులతో చర్చించారు. అనం తరం క్షేత్రస్థాయి అధికారులు, డీలర్లతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశిం చారు. సాధారణంగా నెలలో 15 రోజులు మాత్రమే బియ్యం పంపిణీ చేసేవారు. ప్రస్తుతం ఒకేసారి మూడునెలల కోటా ఇస్తున్నం దున గడువుతో సంబంధం లేకుండా లబ్ధిదారులు తీసుకెళ్లే వరకు పంపిణీ చేయాలని నిర్ణయించారు. సమస్యలు అధిగమిస్తేనే...ప్రభుత్వం మూడునెలల రేషన్బియ్యం ఒకే నెల లో పంపిణీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో పలు సమస్యలు ఎదురు కానున్నాయి. గతంలో కోవిడ్ సమయంలో మాత్రమే ఒకేసారి రెండు నెలలకోటా ఇచ్చారు. ప్రస్తుతం జిల్లాలో ఒకటి లేదా రెండు నెలల కోటాను పంపిణీ చేసేందుకు మెకా నిజం ఉండగా మూడు నెలల కోటా ఒకేసారి పంపి ణీ చేయాలంటే మాత్రం పలు సమస్యలను అధిగ మించాల్సి ఉంది. కోటానిల్వకు సరిపడా గోదాములను సమకూర్చు కోవాల్సి ఉంది. ఇదే సమయంలో గ్రామాల్లో డీలర్ల దగ్గర కూడా మూడు నెలల కోటా ఒకేసారి నిల్వ చేయటానికి సరిపడా స్థలాలు లేకపోవటం కూడా సమస్య కానుంది. అయితే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బియ్యం వచ్చినట్లుగా గ్రామాలకు చేరవేయటం ద్వారా గోదాముల కొరతను అధిగమించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎప్పటిలాగే నెలలో 15 రోజులు కాకుండా నెల మొత్తం బియ్యం పంపిణీ చేసేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో 3,18,732 రేషన్కార్డులు...జిల్లాలో వానాకాలం సీజన్ సుమారు 4.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా యాసంగిలో 3.50 లక్షల ఎకరాల్లో పంట సాగు చేస్తున్నారు. రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం పంపిణీ చేసే సమయంలో జిల్లాలో పండిన వడ్ల ద్వారా సీఎంఆర్ రూపంలో సేకరించినవి సరిపోయేవి. ప్రస్తుతం సన్న బియం ఇస్తున్నందున జిల్లాలో వచ్చే దిగుబడి సరిపోవడం లేదు. కొనుగోలు కేంద్రాలకు ఐదు నుంచి పది శాతానికి మించి సన్నరకం వడ్లు రావడం లేదు. ఇవి కేవలం మూడు నెలలకు మాత్రమే సరిపోతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఒకేసారి మొత్తం బియ్యం ఇచ్చేస్తే ఆ తర్వాత పంపిణీకి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. జిల్లాలో మొత్తం 3,18,732 కార్డులు ఉన్నాయి. వీరికి ప్రతి నెలా 1,79,60,709 కిలోల బియ్యం పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన ఒకేసారి మూడు నెలల కోటా బియ్యం అంటే 5,38,82,127 కిలోల అవసరం అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. రైతులు పండించిన సన్నరకం వడ్లను ఎక్కువ శాతం బహిరంగ మార్కెట్లోనే విక్రయిస్తున్నారు. దీంతో సన్న బియ్యం కోసం పక్క జిల్లాలపై ఆధారపడక తప్పడం లేదు. ప్రస్తుతం మూడు నెలల కోటాకు సంబంధించి సన్న బియ్యం సరఫరా చేయడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం...ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. లబ్ధిదారులకు మూడు నెలలకు కోటా బియ్యం అందజేస్తాం. ఇప్పటికే క్షేత్ర స్థాయి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశాము. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నాము.

## అమరుల త్యాగ ఫలమే తెలంగాణ ఆవిష్కరణ!!



**జనగామ నవభూమి ప్రతినిధి మే 31 :**
!!నాటి ప్రత్యేక తెలంగాణ తొలి పొద్దు!!!!
అమరవీరుల అమరత్వమే చీకటిలో వెన్నెలై పోడిసింది!!.
!!మూగబోయిన కోటి రతనాల వీణను తట్టి లేపింది!!.
!!మలిదశ తెలంగాణ పోరుకు వేగుచుక్కై దారి చూపి తొలికోడై కూసింది!!
!!తెలంగాణ మట్టి పొత్తిళ్లలో పురుడుబోసుకుంది న్యాయపోరాటం!!
!!స్వరాష్ట్ర సాధనకై జంగు సైరన్ ఊదింది!!
!!దేనికైనా సయ్యంది జైలు గోడలోనే!!
!!జన శబ్దమైన నాతెలంగాణ!! రణ నినాదమై రగిలింది!!. !!పోరు జన సముద్రమై కదిలి ఊరుహోరులై సాగిన నాతెలంగాణ పోరు!!
!!మెరుపు వేగంతో ఊగింది ఉద్యమం!! జనగర్జనై ఉరిమింది ఉస్మానియా కిరణం.!!
!!తెలంగాణ అస్తిత్వ ఆత్మ గౌరవ పోరులో అసువులు బాసిరి బిడ్డలు ఎందరో!!
!!తెలంగాణ తల్లి కడుపులు కాలే మళ్లీ
అమ్మా నీకు వందనం!!
!!నెత్తుటి మడుగులో ఎత్తిన త్యాగాల జెండా నింగిపైకి ఎగిసింది అమరుల ఆశయాల జెండా!!
!!వీరులు కన్న పోరుగడ్డలో వీర గాథలెన్నో
ఈనేలపైననే !!
!!మలుపులు ఎన్నో తిరిగి అలుపు చెందక!! !!పోరు చేసి వలస పాలనను మెడలు వంచి తల్లిని విముక్తి చేసి విజయకేతనం!! ఎగరవేసిన అమరులకు జోహార్ వీరులకు
!!జై జై జోహార్!!
!!మీ త్యాగం ఎంతో ఉన్నతమైనది గుడి!! శిఖరాలకంటే మరెంతో విలువైనది
మీ అమరత్వం అజరామం!! జై తెలంగాణ !! జై జై తెలంగాణ!!

## బొడ్రాయి పండుగకు బీఆర్ఎస్ శ్రేణుల ఆర్థిక సాయం

### రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 25 వేల రూపాయల ఆర్థిక సాయం





**కల్వకుర్తి,మే31,నవభూమిన్యూస్:** కడ్తాల మండలం ముద్విన్ గ్రామపంచాయతీ పరిధిలోని కోర్వకొండ తండాలో బొడ్రాయి పండగకు బీఆర్ఎస్ శ్రేణులు 45,000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ 25,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా,కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 10000 రూపాయల ఆర్థిక సాయం అందించారు, కాగా మైసిగండి మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ 5000 రూపాయలు అందించగా, ఉపసర్పంచ్ పాండు 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య డైరెక్టర్ వెంకటయ్య లయక్ ఆలీ జంగయ్య మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్ మహేష్ యాదవ్ రాజు నాయక్ శ్రీను చందర్ దేవ్ గోపాల్ దేవేందర్ సంతోష్ దేవజా పాండు రెడ్డి శ్రీకాంత్ బాసు కాలే భాస్కర్ మహేందర్ సూర్య ప్రకాష్ మహేందర్ తండ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో వడ్లు జీలుగు విత్తనాలు

### వాజేడు వ్యవసాయ శాఖ అధికారి ముంజ మహేష్

**వాజేడు మే 31 నవభూమి:-** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పిఎసిఎస్ వాజేడు లో రైతులకు అందుబాటులో 160 బస్తాల జీలుగు మరియు 25 బస్తాలు జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వరి మాగనుల్లో జీలుగు, మిరప దుక్కుల్లో జనుము విత్తనాలు వేసుకుని పూత దశలో భూమిలో కలియ దున్నడం వలన సేంద్రీయ కర్బనం పెరగడమే కాకుండా, భూమి యొక్క భౌతిక పరిస్థితి మెరుగు పడుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ముంజ మహేష్ అన్నారు. అంతేకాకుండా పంటలకు ఉపయోగపడే బ్యాక్టీరియా సంఖ్య పెరిగి నేల సారవంతమవుతుందని అన్నారు. రైతులకు 50 శాతం సబ్సిడీ ఉంటుందని అన్నారు అంతేకాకుండా తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ వారి నాణ్యమైన వరి విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వాజేడు నందు 1. పట్టా జీరాక్స్ 2. ఆధార్ జీరాక్స్3. ఫోన్ నెంబర్ ఇచ్చి తీసుకోగలరు అని వాజేడు మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**మోమిన్పేట్ (నవభూమి ప్రతినిధి) (31)** మోమి న్ పేట్ మండల కేంద్రంలో విద్యుత్తు మరమ్మత్తుల కారణంగా ఆదివారం మోమి న్ పేట్ లొ మధ్యాహ్నం2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశం తెలిపారు విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## మోమిన్పేట్ నూతన తాసిల్దారుగా రవీందర్ పదవి బాధ్యతలు స్వీకరణ

**మోమిన్పేట్ (నవభూమి ప్రతినిధి):** మోమిన్ పేట మండల తహసీల్దారుగా రవీందర్ శనివారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. మండలంలో తాసిల్దారుగా పనిచేస్తున్న మనోహర్ చక్రవర్తి బదిలీపైకుల్కచర్లవెళ్లారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా తెచ్చిన భూభారతి ద్వారా రైతుల సమస్యలను తన పరిధిలో గల వాటిని పరిష్కరిం చెందుకు కృషి చేస్తానన్నారు.

నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్ ఆదివారం 1,జూన్,2025

## మావోయిస్టు పార్టీ సభ్యుల లొంగుబాటు



**ములుగు మే 31(నవభూమి):**శనివారం పాత పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన సుమారు 8 మంది వివిధ హోదాలో గల సభ్యులు జిల్లా ఎస్పీ శబరిష్ ముందు లొంగిపోయారు. వీరిలో ఐదుగురు పురుషులు కాగా ముగ్గురు మహిళలున్నారు. జిల్లా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 355 మంది లొంగిపోయారన్నారు. వీరితో కలిపి ములుగు జిల్లాలో లొంగిపోయిన వారి సంఖ్య 68 మంది. లొంగిపోయిన ఎనిమిది మందికి ఒక్కొక్కరికి ఆర్థిక సహాయంగా 25వేల రూపాయల చెక్కును ఎస్పీ అందించారు.గత సంవత్సరం నుండి ఇప్పటివరకు ఇటీవల కర్రెగుటల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో సుమారు 31 మంది మావోయిస్టులు చనిపోయారనీ, ఇప్పటికైనా మిగతా మావోయిస్టులు అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవనం గడపాలని లొంగిపోయిన వారికి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖచే జీవన భృతి కల్పించబడునని, నమ్మిన సిద్ధాంతాల కోసం తుపాకిబట్టి తమ విలువైన ప్రాణాలు కోల్పోకూడదన్నారు. కాదు కూడదని అలాగే వ్యవహరిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతోపాటు తదితర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు సదుపాయం అభినందనీయం



**సూర్యాపేట-నవభూమి:** వృత్తంతర శిక్షణకు వచ్చిన ఉపాధ్యాయులకు భోజన సమయంలో స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు సదుపాయం కల్పించడం అభినందనీయ మని ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు జెల్లా ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల,నెంబర్ 2 ఉన్నత పాఠశాలలో ఐదు రోజులపాటు జరుగుతున్న వృత్త%శీ%తర శిక్షణకు వచ్చిన 300 మంది ఉపాధ్యాయులకు గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు సదుపాయం ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు.ప్లాస్టిక్ ప్లేట్ లో తినడం ఆరోగ్యానికి హానికరమని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ నుండి స్టీల్ ప్లేట్స్, స్టీల్ గ్లాసులు సదుపాయం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు కావున పర్యావరణ పరిరక్షణకు జీరో వేస్ట్ తో మన సమావేశాలు, శుభ, అశుభ కార్యక్రమాలు అన్నింట్లో జరుగుతున్న వృధాని అరికట్టేందుకు నడుంబిగించి ఆరోగ్యమైన జీవితం కోసం స్వచ్ఛమైన గాలి, నీరు తినే ఆహారం తిరిగి ఉపయోగించే వాటిని వాడుకోవడం ద్వారా మనమందరం వివిధ రకాల వ్యర్థాలతో కాలుష్యం జరగకుండా ప్రతి ఒక్కరం బాధ్యతగా తిరిగి ఉపయోగించేవి వాడడం. ఇంటి నుండి చేతిసంచితో బయలుదేరడం, ప్లాస్టిక్ కవర్లను తిరస్కరించడం, మొక్కలను నాటడం సంరక్షించడం, నీటిని పొదుపుగా వినియోగించడం వంటివి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, ఆనంతుల సువర్ణ లక్ష్మి, నల్లపాటి మమత, కొక్కుల సంపత్, వనమాల వెంకటేశ్వర్లు, డా. శిరీష,డా. అలేఖ్య, శీనయ్య, నాగరాణి, మాధవి, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు తప్పవు




**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి:**-రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు... ఈరోజు సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మైనర్ల డ్రైవింగ్ , సెల్ఫోన్ డ్రైవింగ్ , రాంగ్ రూట్, త్రిబుల్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులకు, వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... వారం రోజులుగా మైనర్ల డ్రైవింగ్ , సెల్ఫోన్ డ్రైవింగ్ , రాంగ్ రూట్ త్రిబుల్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించామని చెప్పారు.సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించకపోవడం వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు మైనర్లకు వాహనాలు ఇస్తే మైనర్లతో పాటు వాహన యజమానులు, మైనర్ల తల్లిదండ్రులపై కేసులు తప్పవని , ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని కోరారు. రోడ్డు భద్రత అందరి బాధ్యతన్నారు. సమావేశంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.


## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిధి

### రెండు లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**కాటారం,మే 31 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శనివారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంథని నియోజక వర్గంలోని కాటారం మండలంలోని చింతకాని గ్రామానికి చెందిన భూపేల్లి ఆకాష్ కు 2,50,000/- రూపాయల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు.మంథని నియోజకవర్గం లోని కాటారం మండలం చింతకాని గ్రామానికి చెందిన భూపేల్లి ఆకాష్ కు అనారోగ్య వైద్య చికిత్స కు సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి ఆస్పత్రి సహాయకులు శనివారం రోజున హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితునికి అంద చేయడం జరిగింది.రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



# ఇందిరమ్మ ఇళ్లు ఇంకెప్పుడు?



**కరీంనగర్-నవభూమి :**కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒకటి. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున నిర్మించి పేదలకు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం బడ్జెట్లో నిధులు కూడా కేటాయించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించి పనులు చేపడుతున్నా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రం ప్రజలకు ఆ యోగం పట్టడం లేదు. గ్రామ, జిల్లా స్థాయిల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి ఆ కమిటీల పర్యవేక్షణలో లబ్ధిదారులను గ్రామ సభల్లో గుర్తించి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తారు. ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదంతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ పూర్తవుతుంది. జిల్లాలోని చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియను పూర్తిచేసి ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించడంతో పాటు ఇళ్ల నిర్మాణ పనులు కూడా జరుగుతున్నాయి.పెండింగ్లోనే ప్రతిపాదనలు ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్ మధ్య ఆధిపత్య పోరు జరుగుతున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్రెడ్డి ఏ నిర్ణయం తీసుకోలేక కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇందిరమ్మ ఇళ్ల ప్రతిపాదనలను పెండింగ్లో పెట్టారని అంటున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటికీ ఇందిరమ్మ కమిటీలనే ఏర్పాటు చేయలేదు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా బీఆర్ఎస్కు చెందిన గంగుల కమలాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు సూచించినవారినే ఇందిరమ్మ కమిటీలలో నియమిస్తున్నారు. అయితే ఇక్కడ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసి ఓడిపోయి నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న పురుమల్ల శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీలకు సభ్యుల పేర్లతో పాటు మరికొన్ని పదవుల కోసం ప్రతిపాదనలు చేస్తూ ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డికి జాబితా పంపించారు. అలాగే సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్రెడ్డి కూడా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పట్టణంలోని 60 డివిజన్లలో ఇందిరమ్మ కమిటీలలో చేర్చాల్సిన వారి పేర్లను ఇచ్చారు. వీరిద్దరూ జిల్లాకే చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్తో సఖ్యత లేకుండా ఉండడం, వారిద్దరినీ ఆయన మరో మంత్రి శ్రీధర్బాబు వర్గీయులుగా గుర్తించి దూరం పెడుతున్న కారణంగా వారి ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. అలాగని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందిరమ్మ కమిటీలను వేయించారా అంటే అదీ లేదు.జిల్లాలో 11,575 ఇళ్ల మంజూరురెండు రోజుల క్రితం కలెక్టరేట్లో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రగతిని పేర్కొన్నారు. జిల్లాలో 11,575 ఇళ్లను మంజూరు కేటాయించారని, ఫేజ్-1లో 2027, ఫేజ్-2లో 5,785 ఇండ్లకు మంజూరు ఇవ్వగా, మరో 3,763 ఇళ్ల మంజూరు ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో జిల్లా రాష్ట్రంలో 8వ స్థానంలో ఉందని, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు కాకపోవడంతో అక్కడ 3,270 ఇళ్ల మంజూరు ఇవ్వలేకపోయామని వాటి మంజూరు ఇస్తే జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉంటుందని పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా పరిధిలోని ఇద్దరు మంత్రులు శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్ ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. సమీక్షా సమావేశంలో జిల్లా కేంద్రంలోనే కమిటీ ఎందుకు ఏర్పాటు కాలేదు, ఇళ్ల మంజూరి ఎందుకు కాలేదు అనే విషయాన్ని చర్చకే తీసుకోకుండా దాటవేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో పూర్తికాని లబ్ధిదారుల ఎంపిక.జిల్లాలో మొదటి ఫేజ్లో ఒక్కో మండలానికి ఒక్కో గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని కరీంనగర్ నియోజకవర్గంలో 230, చొప్పదండి నియోజకవర్గంలో 572, మానకొండూర్ నియోజకవర్గంలో 465, హుస్నాబాద్ నియోజకవర్గంలో 297, హుజూరాబాద్ నియోజకవర్గంలో 463 ఇళ్లను మంజూరు చేశారు. మొత్తం 2,027 ఇళ్లు మంజూరు కాగా 975 ఇళ్లకు మార్క్ అవుట్ ఇచ్చారు. ఇప్పటి వరకు 380 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమై 307 బేస్మెంట్ లెవల్కు, 65 ఇళ్ల పనులు లెంటల్ లెవల్కు, 8 ఇళ్ల పనులు రూఫ్ వేసే లెవల్కు చేరుకున్నాయి. 346 ఇళ్లకు బేస్మెంట్ లెవల్ వరకు డబ్బు చెల్లించారు.రెండవ దశలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం మినహా చొప్పదండిలో 1,537, మానకొండూర్లో 1,570, హుస్నాబాద్లో 638, హుజూరాబాద్ నియోజకవర్గంలో 2,040, మొత్తం 5,785 ఇళ్లకు మంజూరు ఇచ్చారు. వీటిలో హుస్నాబాద్ నియోజకవర్గంలో 97 ఇళ్లకు, హుజూరాబాద్ నియోజకవర్గంలో 29 ఇళ్లకు, చొప్పదండి నియోజకవర్గంలో ఏడు ఇళ్లకు, మానకొండూర్ నియోజకవర్గంలో మూడు ఇళ్లకు మార్క్ అవుట్ ఇచ్చారు.కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఫేజ్-1లో 230 ఇళ్లకు మంజూరు ఇచ్చారు. కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లిలో 194, కరీంనగర్ మండలంలోని బహదూర్ఖాన్ పేటలో 106 ఇళ్లకు మంజూరు ఇవ్వగా, 154 ఇళ్లకు మార్క్ అవుట్ పూర్తయింది. 60 ఇళ్ల పనులు ప్రగతిలో ఉన్నాయి. ఇందిరమ్మ కమిటీలు లేని కారణంగా 3,270 ఇళ్లకు ఇంకా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తికాలేదు.

## జిల్లాలో పెరుగుతున్న క్షయ వ్యాధిగ్రస్థులు



**సిరిసిల్ల-నవభూమి :**సరదా కోసం కాల్చే సిగరెట్ అలవాటుగా మారుతోంది.. క్రమంగా వ్యసనంగా మారి చివరకు ప్రాణాలనే హరిస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పొగ క్షయకు వారధిగా మారుతోంది. గత సంవత్సరం జిల్లాలో క్షయకు గురైనవారు 1013 మంది క్షయతో చికిత్స పొందారు. ఈ సంవత్సరం ఐదు నెలల్లోనే 447 మంది క్షయ వ్యాధి బారిన పడ్డారు. జిల్లాలో ప్రస్తుతం 540 మంది చికిత్స పొందుతున్నారు. మగధీరులకు మా అద్భుత సిగరేట్.. అంటూ కంపెనీల ప్రచారం విని నాలుగు దమ్ములు ఎక్కువగా లాగితే తాగేవారికి కాదు.. వారి పక్కనున్న వారి ఊపిరి తిత్తులు కూడా శక్తిని కోల్పోతున్నాయి. చలాకీగా ఉండే ఎంతో మంది పొగాకుకు బలై ఊపిరి తిత్తులు పాడై ప్రాణాలు తీసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పొగలో ఉండే తారు, నికోటిన్, కార్బన్ మోనాక్సైడ్, కాడ్మియం, నత్రజని ఆక్సైడ్, అమోనియా, బెంజిన్, ఫార్మల్ డిహైడ్, సీసం ఇవి ఊపిరి తిత్తుల్లోకి ప్రవేశించి రోగ నిరోధక శక్తిని పాడు చేయడమే కాకుండా నికోటిన్ అనే పదార్థానికి పొగ తాగటానికి, పొగ తాగటం మానేస్తే ఉండలేక పొగ వైపు మనస్సును లాగేస్తూ బానిసగా మార్చే శక్తి ఉంటుంది. పొగ తాగటం వల్ల ఊపిరి తిత్తుల వాపు, అస్తమా, జలుబు, దగ్గు, క్యాన్సర్, గుండెపోటు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. చుట్టుపక్కల ఉన్న వారికి కూడా తలనొప్పి దగ్గు, ఆయాసం, కళ్ల మంటలు, తుమ్ములు, బొంగురు గొంతు, వికారం, వాంతులు, గొంతునొప్పి, కళ్లు తిరగడం మొదలైన ఇబ్బందులు కూడా వస్తాయి. పొగ తాగేవారితో పాటు భార్యలకు కూడా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. వీటితో పాటు ముందుగా టీబీకి గురవుతున్నారు. చుట్ట వెనక్కి తిప్పి కాల్చే వారికి పుట్ట కురుపు క్యాన్సర్ వస్తుంది. బీడీ తాగటం మరింత ప్రమాదకరంగా ఉంటుంది.ఐదు నెలల్లో 447 మంది బాధితులు వస్త్రపరిశ్రమ కేంద్రంగా ఉన్న సిరిసిల్ల ప్రాంతంలో టీబీతో బాధపడుతున్న వారు ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారు. ఎక్కువగా బీడీ, సిగరెట్లు తాగడంతోనే టీబీ బారిన పడుతున్నట్లుగా గుర్తించారు. జిల్లావ్యాప్తంగా సిరిసిల్ల, వేములవాడ, గంభీరావుపేటలో టీబీ యూనిట్లతో పాటు మరో ఏడు పరీక్షా కేంద్రాల ద్వారా టీబీతో బాధపడుతున్న వారికి చికిత్సలు అందిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం తెమడ పరీక్షలు నిర్వహించగా 1013 మందికి క్షయ నిర్ధారణ అయింది. వీరికి చికిత్సను అందించారు. ఈ ఏడాది ఐదు నెలల్లోనే 447 మంది టీబీకి గురైనట్లు గుర్తించి చికిత్సలు అందించారు.పొగాకు వ్యతిరేక ది న లో త ్ స వ ం నేవ?థ్యం.. ఊపిరితిత్తుల్లో క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు ఎక్కువ. ఇలాంటి నష్టాలను దృష్టిలో పెట్టుకొని పొగాకుపై అవగాహన కల్పించడానికి 1987లో ఒక తీర్మానం చేశారు. దాని ద్వారా ఏప్రిల్ 7న ప్రపంచ నో టొబాకో డేను జరపాలని నిర్ణయించారు. 1987లో చేసిన మరో తీర్మానం ప్రకారం ప్రతి సంవత్సరం మే 31వ తేదిన ఈ దినాన్ని పాటించాలని నిర్ణయించారు. దాని ప్రకారం ప్రతి సంవత్సరం ఈ సందర్భంగా పొగాకు వాడకం వల్ల జరుగుతున్న మరణాలపై ప్రచారం చేస్తున్నారు.పొగాకు నియంత్రణ చట్టాలు..ప్రతి సంవత్సరం పొగాకు మరణాలను తగ్గించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. 2003లో పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టాన్ని కేంద్రం అమల్లోకి తెచ్చింది. సెక్షన్ 4 ప్రకారం పొగ తాగటం నిషేధం. సెక్షన్ 5 ప్రకారం సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తుల ప్రచారంపై నిషేధం, సెక్షన్ 6ప్రకారం 18సంవత్సరాల లోపు పిల్లలకు విద్యా సంస్థల ఆవరణ నుంచి వంద గజాల దూరం వరకు వస్తువుల అమ్మకం నిషేధం విధించారు. పొగాకు ఉత్పత్తులపై హెచ్చరికలు కూడా ముద్రించాలని చట్టాలు రూపొందించారు. 2008లో బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధం వంటివి తీసుకవచ్చారు. ఆరోగ్య సంక్షేమ శాఖ జీవో నంబర్ 113 ప్రకారం పొగ తాగేవారికి రూ 500 వరకు జరిమానా విధించే అవకాశం పోలీస్ శాఖకు కల్పించారు. కానీ చట్టాలు అమల్లోకి రావడం లేదు.కోట్ల రూపాయలను కాల్చేస్తున్నారు..జిల్లాలో సిగరెట్, నిషేధించిన గుట్కా అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. దాదాపు రూ.8 కోట్ల వరకు వ్యాపారం సాగుతోందని అంచనా వేస్తున్నారు. ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు, యువకులు రహస్యంగా పొగ తాగడానికి అలవాటుపడుతున్నారు. టీ సెంటర్లు, బస్టాండ్ ప్రాంతాల్లో నిత్యం పొగ తాగుతూ అనేకమంది దర్శనమిస్తున్నారు. ఒకవ్యక్తి రోజుకు 2 ప్యాకెట్లు తాగేవారు ఉన్నారు. రోజుకు రూ.65 నుంచి రూ 350 వరకు సిగరేట్లకు ఖర్చు చేస్తున్నారు. అంతకంటే ఎక్కువగా ఖర్చు చేస్తున్నవారు కూడా ఉన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీ జరిగేనా!

**పెద్దపల్లి-నవభూమి :**జిల్లాలో చెరువులు, కుంటలు, రిజర్వాయర్లపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు సకాలంలో ప్రభు త్వం ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది ప్రభుత్వం ఆల స్యంగా టెండర్లు పిలవడం, టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అక్టోబర్లో తక్కువ సైజు, నాణ్యత లేని చేప పిల్లలను సరఫరా చేయడంతో మత్స్యకారులు తిరస్కరించారు. చెరువుల్లో చేప పిల్లలు పోయకుండా తిప్పి పంపించారు. ప్రభుత్వం తిరిగి వాటి స్థానంలో నాణ్యత, నిర్ణీత సైజు గల చేప పిల్లలను పంపిణీ చేయలేదు.ఈ ఏడాది ముందస్తుగా రోహిణి కార్తెలోనే నైరుతి రుతు పవనాలు రాష్ట్రంలో ప్రవేశించాయి. దీంతో ఒక్క సారిగా వాతావరణం చల్లబడింది. ఈ వర్షాకాలం సీజన్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం కేంద్రం అ?ధికారులు ప్రకటించారు. అందుకు అనుగు ణంగా కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సంబంధిం చిన రేషన్ బియ్యంను వచ్చే నెలలో వినియోగదారు లకు పంపిణీ చేసేందుకు సన్నద్ధమవుతున్నది. జూన్లో భారీ వర్షాలు కురిస్తే చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు నిండే అవకాశాలున్నాయి. అప్పటి వరకు మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉండగా ప్రభుత్వం ఎలాంటి సన్నాహాలు చేయడం లేదు. టెండర్లను కూడా ఆహ్వా నించ లేదు. చేప పిల్లలనే పంపిణీ చేస్తారా, వాటికి బదులు నగదు మత్స్యకార సహకార సంఘాలకు అం దజేస్తారా అనే విషయమై స్పష్టత లేదు. మత్స్యకా రులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి నుంచి చెరువులు, కుంటల లీజు డబ్బులు తీసుకోకపోవడమే గాకుండా, ప్రభుత్వమే ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టింది. మొదట బాగానే చేప పిల్లల పంపిణీ జరిగి నప్పటికీ, ఆ తర్వాత పంపిణీలో జాప్యం జరగడంతో పాటు నాణ్యత లేనివి, తక్కువ సైజు గల చేప పిల్ల లను కాంట్రాక్టర్లు సరఫరా చేశారు. గత ఏడాది కూడా కాంట్రాక్టర్లు అదేవిధంగా పంపిణీ చేస్తే మత్స్యకారులు తిరస్కరించారు.జిల్లాలో 1018 చెరువులు, కుంటలు...జిల్లాలో 1018 చెరువులు, కుంటలు, శ్రీపాద ఎల్లం పల్లి, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు ఉన్నాయి. వీటిలో కోటి 90 లక్షల చేప పిల్లలు పోయాల్సి ఉంటుంది. సుందిళ్ల, అన్నారం బ్యారేజీల్లో నీటి నిల్వ చేయడం లేదు. ఈ రెండింటిని మినహాయిస్తే కోటి 60 లక్షల చేప పిల్లలు అవసరం ఉంటాయని జిల్లా మత్స్య శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. చిన్న చెరువులు, కుంటల్లో 35 నుంచి 40 ఎంఎం సైజు గలవి. పెద్ద చెరువులు, రిజర్వాయర్లలో 85 నుంచి 100 ఎంఎం సైజు గల చేప పిల్లలు పోయాల్సి ఉంటుంది. కానీ గత ఏడాది తక్కువ సైజు గలవి, నాణ్యత లేని చేప పిల్లలను కాంట్రాక్టర్లు తీసుకవస్తే వాటిని తిరస్కరిం చారు. వాస్తవానికి యేటా జూలై నెలాఖరు వరకు భారీ వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండుతు న్నాయి.

ఆ సమయంలో వాటిల్లో చేప పిల్లలు పోస్తేనే అవి బాగా పెరుగుతాయని, వేసవి కాలంలో చెరువు లు, కుంటల్లో నీళ్లు అడుగంటే సమయంలో ఒక

## అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్కు ఏర్పాట్లు పూర్తి

### మెటీరియల్ పంపిణీ చేసిన ప్రాజెక్టు ఆఫీసర్ మమత







**మిర్యాలగూడ నవభూమి, మే 31:-** మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ముందస్తు పాఠశాల విద్య (ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్) ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. శనివారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లకు ప్రాజెక్టు కార్యాలయంలో ప్రీ ఎడ్యుకేషన్ మెటీరియల్ యూ ట్యూబ్ బోధన పరికరాలు, రౌండ్ టేబుల్స్, ప్లే మ్యాట్లు, టేబుల్స్, బుక్ షెల్ఫులను ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్వాడిల్లో గత విద్యా సంవత్సరం సుమారు 70 అంగన్వాడిలకు మెటీరియల్ రాగా ప్రస్తుతం 139 అంగన్వాడిలకు మెటీరియల్ వచ్చిందని ఆమె తెలిపారు. అన్ని అంగన్వాడీలకు మెటీరియల్ అందజేస్తున్నామని ఆమె తెలిపారు. మే 31న అంగన్వాడిలకు వేసవి సెలవులు ముగియడంతో జూన్ 2 సోమవారం నుండి విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ సమర్థవంతంగా బోధించేందుకు టీచర్లకు సెక్టార్ వారిగా శిక్షణ ఇచ్చినట్టు ఆమె తెలిపారు. అదేవిధంగా ఐసిడిఎస్ పరిధిలో వాత్సల్య పథకం కింద 10మందికి అవకాశం ఉందని దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రాధిక, పద్మా, జెఎ రాములు పాల్గొన్నారు.

## దేశినేని హనుమంతరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి

### మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, కడియం శ్రీహరి






**జనగామ నవభూమి ప్రతినిధి మే 31:**దేశినేని హనుమంతరావు లాంటి ప్రాణ స్నేహితుణ్ణి కోల్పోవడం అత్యంత బాధా కరమని, ఆయన మరణ వార్త తీవ్రంగా కలచివేసిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.గత 35 ఏళ్లుగా అన్ని విధాలా తోడుగా నిలబడిన హనుమంతరావు ఇక లేడనే విషయాన్నీ జిర్ణించుకోలేక పోతున్నా అని ఆవేదనవ్యక్తంచేశారు .రాజకీయబంధం స్నేహ బంధంగా మారీ కుటుంబ బంధంగా ఎదిగి నిత్యం శ్రేయస్సు కోసం ఆలోచించే సన్నిహితుని మరణం వ్యక్తిగతంగా తీరని లోటన్నారు.హనుమంతరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ తెలియ జేశారు. ఈవిషాద సమయంలోనే వారికీ మనోధైర్యాన్ని ప్రసాధించాలని, హనుమంత రావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆభగ వంతున్ని ప్రార్థిస్తూన్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

## సామాన్య కార్యకర్తకు అండగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్



**కాటారం,మే 31 నవభూమి ప్రతినిధి:**మంథని నియోజక వర్గంలో సంచలనం సృష్టించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడి అక్రమ అరెస్ట్ ను మంథని నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ ఎదుర్కొని వెను వెంటనే స్పందించి స్వయంగా హైదరాబాద్ వెళ్లి, బెయిల్ పై బయటికి తీసుకొచారు.ప్రజలతో పాటు కార్యకర్తలను కూడా కంటికి రెప్పల కాపాడుకునే పుట్ట మదూకర్ మాజీ ఎమ్మెల్యే శనివారం రోజున కాటారం కు విచ్చేసిన సందర్భంగా వారికి కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ పక్షాన పార్టీ నాయకులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జక్కు శ్రావణ్ కుమార్ అధికార పార్టీ పై పోస్ట్ లు పెట్టిన కేసులో అరెస్ట్ అయి కోర్టు లో ఊరట లభించి శనివారం కాటారం వచ్చిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తో కలిసి జక్కు శ్రావణ్ కుమార్ ను శాలువాతో సత్కరించి,మండల కేంద్రంలో టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కు రాకేష్,శ్రీ లక్ష్మీ చౌదరి,మానం రాజబాపు,పైడాకుల మహేష్, పంథకాని సదువలి, వంగల రాజేందర్,తోట రామ చంద్రం,రమణ,రామిల్ల రాజబాపు,జక్కు శ్రావణ్ కుమార్,సాగర్ గౌడ్, తైనేని సతీష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులుతదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
హైదరాబాద్
ఆదివారం
1,జూన్,2025


# టియుసిఐ జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి



**సూర్యాపేట టౌన్ నవభూమి ప్రతినిధి :-** జూన్11 న హుజూర్నగర్ పట్టణంలో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్లో టియుసిఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చాక కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులు సాధించుకున్న 8 పని గంటలను 12 గంటలుగా మార్చే కుట్రలో భాగమే నాలుగు లేబర్ కోడ్లు అని అన్నారు.కార్పోరేట్ శక్తుల కనుసనల్లో పాలన సాగిస్తున్న మోడీ కార్మికులందర్నీ బానిసలుగా మార్చేందుకు కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాస్తూ పాత కార్మిక చట్టాలు నీరుగార్చే విధంగా చేస్తూ కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా చేసి యాజమాన్యం లబ్ధి పొందేలా చేయటమే మోడీ ముఖ్య ఉద్దేశమని అన్నారు.మోడీ చేస్తున్న కుట్రలను కుతంత్రాలను ఎండగడుతూ కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం గత కార్యక్రమాలు సమీక్షించుకోని భవిష్యత్ కార్యక్రమాలు నిర్వహించుకోవడం కోసం జూన్ 11న హుజూర్నగర్ పట్టణంలో టియుసిఐ జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతుంది. కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, కోశాధికారి ఎస్కే వాజిద్, జిల్లా నాయకులు ఎస్కే సయ్యద్, గులాం హుస్సేన్, రజాక్ పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య రక్షనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## జిల్లా పర్యాటక అధికారి నరసింహ, కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల, జూన్ 1 నవభూమి :**వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్చర్ల గ్రామంలో జిల్లా పర్యాటక అధికారి నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, ప్రజల రక్షణకు ప్రథమ ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రిలో పేద మధ్యతరగతి ప్రజలు వైద్య చికిత్స చేయించుకోవడానికి ఆర్థిక భారం పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి చాలా ఉపయోగకరమని అన్నారు. గురక జగన్ 17500 /- బీజ్జా వెంకటేష్ 24000/- కోట్ల సాయి రాముడు 60000/- రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొగాకు మానండి ఆరోగ్యంగా ఉండండి మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్



**వీపనగండ్ల, జూన్ 1 నవభూమి :**వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, పొగాకు తినడం వలన క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని, సిగరెట్ బీడీ లాంటి ధూమపానం చేయడం వలన టీబీ క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకుతాయని అందుకే ప్రజలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంగా నిర్వహిస్తారని అన్నారు. పొగాకును ఏ రూపంలో తీసుకున్న ఊపిరితిత్తుల పైన ప్రభావం చూపుతుందని, గొంతు క్యాన్సర్, మెదడులో రక్త ప్రసరణ ఆగిపోయే ప్రమాదం ఉందని అన్నారు. పొగాకును పీల్చిన వారు కూడా ఈ వ్యాధులు సోకే అవకాశం ఉందని అందుకే ప్రజలు పొగాకు ధూమపానానికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి: ఆర్జీ-3, ఎపిఎ జియం



**రామగిరి, మే 31 నవభూమి న్యూస్:**సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక విటిసి లోని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ నందు సింగరేణి సంస్థ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో 30 మంది అభ్యర్థులకు రెండు వారాల పాటు నిర్వహించిన ఉచిత కంప్యూటర్, డిటిపి నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్ లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని, సమీప గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాలు పెంచడానికి సింగరేణి సంస్థ సిఎస్ఆర్ లో బాగంగా ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో సుమారు 38 కోర్సు లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ, వీటిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలోపేతం కావలని అన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజియం లు యం.రామ్మోహన్, బి.వి.సత్య నారాయణ, మేనేజర్ సుజీత్, డివై ఎస్ఇ శ్రీనివాస్, శిక్షకులు బెంజిమెన్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# విధ్వంసం నుంచి.. అభివృద్ధి వైపు అడుగులు

**నల్లగొండ:**ఎమ్మెల్యే వేముల వీరేశం..గత పాలకుల నిర్లక్ష్యంతో నకరేకల్ నియోజవర్గం విధ్వంసానికి గురై సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న క్రమంలో తాగునీటి ప్రాజెక్టులు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతున్నామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. సాగు త్రాగునీటి ప్రాధాన్యత క్రమంలో బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టును ఇప్పటికే ప్రారంభించుకున్నాం, ఐటి పాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పూర్తి చేసేందుకు గాను ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం, నార్కట్ పల్లి బస్ డిపో మూతపడిన స్థితి నుంచి పూర్వవైభవం పొందే దిశగా డిపోకు నూతన బస్సులు కేటాయింపు, పూర్తిస్థాయిలో ఫంక్షన్ కోసం ప్రయత్నాలు చేసినట్లు వెల్లడించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక సంచిక వెలువడుతున్న నేపథ్యంలో నవతెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి ఎండి.సాదత్ అలి ఎమ్మెల్యే వేముల వీరేశంతో ముఖాముఖి.జన్మదిన శుభాకాంక్షలు ఎమ్మెల్యే గారూ..ఎమ్మెల్యే: థాంక్యూ..పభుత్వం ఏర్పాటు జరిగిన అనంతరం17 నెలల కాలంలో నకరేకల్ నియోజకవర్గ అభివృద్ధి ఎలా ఉంది.? మీరు ఎలా భావిస్తున్నారు.?ఎమ్మెల్యే: నియోజవర్గ అభివృద్ధి తృప్తికరంగా ఉంది సంతోషకరంగా ఉంది. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడిచిన ప్రభుత్వం, గడచిన పాలకులు, గడిచిన ముఖ్యమంత్రి, ఒక దయనీయమైన పరిస్థితికి దిగజార్చి, ఒక ఘోరమైన పరిస్థితిలోకి తీసుకెళ్ళారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర బాధ్యతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో అనేకం ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయక నత్తనడకనిచ్చి అస్తవ్యస్తంగా మార్చిన పరిస్థితుల్లో జిల్లా మంత్రులుగా, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డికి అభివృద్ధి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు ఒక్కొక్కటిగా సరిచేస్తూ.. సవరిస్తూ.. ప్రధానంగా ఇరిగేషన్ రంగంపై కాన్సన్ట్రేషన్ చేసి, వేగంగా ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసే ప్రక్రియను చేపట్టారు. మా ప్రభుత్వం చేస్తున్న పనులను చూస్తుంటే నాకు చాలా సంతృప్తికరంగా ఉంది. ముఖ్యంగా రైతాంగానికి నీరు అందిస్తే, పంటలు పండించుకోవడానికి అవకాశం ఉంటుంది. మనది వ్యవసాయ రాష్ట్రం వెనుకబడిన రాష్ట్రం. మన నియోజవర్గంలో పూర్తిగా వ్యవసాయ రంగంపై ఆధారపడి బ్రతుకునీడుస్తున్నవారు చాలా మంది ఉన్నారు. కాబట్టి నీరు అనేది ప్రధానం. వీటి మీదనే దృష్టి సారించి, కేంద్రీకరించి పని చేస్తున్నందుకు చాలా చాలా సంతోషకరంగా ఉంది.రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టుతో పాటు, కట్టంగూర్ ఐటి పాముల రిజర్వాయర్ పూర్తి చేసేందుకు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. నిధులు లేని క్రమంలో వీటిని ఎలా పూర్తి చేస్తారు.?ఎమ్మెల్యే: ఉన్నదాంట్లో ప్రిఆర్టీ ప్రకారం బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు, గడచిన పది సంవత్సరాల్లో నిర్లక్ష్యం చేశారు. మా ప్రభుత్వం రాంగానే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులో నీళ్లు నింపి కెనాల్సి పూర్తి చేసి నీళ్ళు ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. నకరేకల్ నియోజకవర్గానికి 61 వేల ఎకరాలకు నీరు రావలసింది ఉంది. రైల్వే క్రాసింగ్, జాతీయ రహదారి, క్రాసింగ్ గాని పూర్తి చేసి నీళ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తాం దానికి కావలసిన నిధులను ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. ఎన్ని కష్టాలు ఉన్నా.. సమకూర్చుకోవడానికి ప్రభుత్వం సీరియస్ గా పనిచేస్తోంది. ప్రాధాన్యత ఇస్తుంది. ఈ ప్రాజెక్టులతో పాటు పిళ్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువ వీటిని పూర్తిచేసే కార్యక్రమం ఐటి పాముల లిస్టును పూర్తి చేయడానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నల్లగొండ జిల్లాలో ప్రాజెక్టును పూర్తి చేయడంలో ఇరిగేషన్ మంత్రి కృషి చేస్తున్నారు.ఎంత ఖర్చువుతుందని అంచనా వేశారు.ఎమ్మెల్యే: ఐటి




పాముల లిఫ్ట్ వచ్చేసి రూ.100 కోట్లపై చిలుకు ఖర్చవుతుంది. బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రానికి సంబంధించి ఇంకా రెండు వేల ఎకరాలు భూమి సేకరించాల్సి ఉంది. 200 ఎకరాల భూసేకరణలో అప్రోచ్ కాలువలను పూర్తి చేసి చెరువులు నింపి, ఆ చెరువుల నుంచి గొలుసుకట్టు చెరువులను లింకప్ చేసి మొదట ప్రాధాన్యాత కింద 50వేల ఎకరాలకు నీరందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. కావలసిన నిధులను ఫేస్ వైస్ గా రిలీజ్ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. మిగిలిన పనులను పూర్తి చేయడానికి వేగంగా పనిచేస్తుంది. నకరేకల్ నియోజక వర్గంలో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ఇచ్చిన హామీలు రెండవసారి ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు స్వీకరించే ముందు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలైందని భావిస్తున్నారు.?ఎమ్మెల్యే: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 16 నెలలు పూర్తయింది. ఈ 16 నెలల కాలంలో దాదాపు సంక్షేమానికి గాని, అభివృద్ధి కానీ రూ.1300 కోట్లు తీసుకొచ్చాం. మీడియా ద్వారానే ఏడాది పాలన సంబరాల్లో ఇప్పటికే ప్రకటించాం. మిగతా ఆరు నెలల కాలంలో మా పాలన సంతృప్తికరంగా ఉంది. ఐటి పాముల లిఫ్ట్ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు గానీ, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, 100 పడకల ఆస్పత్రి, పూర్తి చేయడం గాని, కొత్తగా రహదారులు ఏర్పాటు చేయడం సంతృప్తికరంగా ఉంది. దీంతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం పథకం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రాజీవ్ యువ వికాస్ పథకాలు ఇవన్నీ కూడా సంతృప్తికరంగా ఉన్నాయి. ప్రజలు కూడా ఏదో ఒకటి చేస్తున్నారని భావనలో ఉన్నారు. ఏడాదిన్నర పాలన సాగిందని భావిస్తున్న. ఏడాదిన్నర పాలన కాలంలో మీ యొక్క పనితీరుపై ఎన్ని మార్కులు వేసుకుంటారు.? ఎంత శాతం అనుకుంటున్నారు.?ఎమ్మెల్యే: మార్కులు మనకు మనమే వేసుకుంటే జబ్బలు సరుసుకున్నట్టే. ప్రజలకు సంబంధించి అందుబాటులో ఉంటాను అని మాట ఇచ్చి, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం ఎవరైనా నేరుగా నా దగ్గరికి వచ్చి పని చేయించుకోవచ్చు అని ప్రకటించాను. నేను అదే ప్రయత్నంలో నా ప్రయత్నాన్ని కొనసాగిస్తున్న. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సాగుతున్న నా ప్రయాణంలో తప్పొప్పులు ఉంటే ప్రజల నుంచి సూచనలు స్వీకరించి అమలు చేస్తా.రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సును ప్రారంభించే క్రమంలో నార్కట్ పల్లి బస్ డిపోను పునరుద్ధరిస్తాం.. పూర్వ వైభవం తెస్తా అని ప్రకటించారు. ఇది పూర్తిస్థాయిలో అమలు జరగలేదని ఆరోపణలు ఉన్నాయి. మీరు ఎలా స్పందిస్తారు.?ఎమ్మెల్యే: గడచిన పాలకులు వచ్చేసి డిపోను రద్దు చేశారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రధాన ప్రతినిధులు డిపోను ఆక్రమించి ఆ స్థానంలో ఫంక్షన్ హాల్ నిర్మించాలని ప్రయత్నం చేశారు. మా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఆ ప్రయత్నాన్ని ఆపగలిగాం. పూర్తిస్థాయిలో ఫంక్షన్ కు కావలసిన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాకు కేటాయించిన బస్సులలో ప్రతిసారి ఒకటో రెండో బస్సులను డిపోకు అలాట్ చేయిస్తున్నాం. డిపో మేనేజర్ లేని స్థితి నుంచి మేనేజర్ స్థాయి అధికారిని నియమించాం. డిపోను పునరుద్దించేందుకు అన్ని రకాల చర్యలు సీరియస్ గా చేస్తా ఉన్నాం . గతంలో ఉన్నవారు ఇక్కడ ఉన్న బస్సులను నల్లగొండ యాదగిరిగుట్ట హయత్ నగర్ సూర్యాపేట డిపోలకు కేటాయించారు. నార్కట్ పల్లి డిపోను జీరో చేశారు. డిపోని కేవలం వచ్చిపోయే బస్సు ల బస్టాండ్ గా మార్చేశారు. డిపోను పూర్తిస్థాయిలో ధ్వంసం చేసిన స్థాయి నుంచి రద్దు చేసిన స్థాయి నుంచి పూర్తిస్థాయిలో మూసేసిన స్థాయి నుంచి పునరుద్ధరించి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మేము ఇచ్చిన హామీ ప్రకారం 100కు 100% పూర్తి చేస్తాం. డిపోను పునరుద్ధరిస్తాం. పూర్వ వైభవం తీసుకొస్తాం. గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో విధ్వంసం సృష్టించి, జాతీయ రహదారులు, గ్రామాల్లో ఉన్న రహదారులను నిర్మాణం చేపడతామని శంకుస్థాపనలు చేసి వదిలేసిన క్రమంలో డిసెంబర్ 7వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామీణ ప్రాంతాల రోడ్లను నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. నేటి వరకు అవి పనులు ప్రారంభం కాలేదు, వీటిపై మీరు ఎలా స్పందిస్తారు.?ఎమ్మెల్యే : గత కాంట్రాక్టర్లు చేసిన పనుల కు బిల్లులు ఆగిపోయినాయి. గత ప్రభుత్వం దాదాపు రూ.40 వేల కోట్ల బిల్లులు పెండింగ్లో పెట్టింది. గత ప్రభుత్వంలో ప్రారంభమైన నార్కట్ పల్లి పాత జాతీయ రహదారి, పనులు అదేవిధంగా నకిరేకల్, రామన్నపేట సంబంధించిన రహదారులు పూర్తికాలేదు. కారణమేంటంటే బిల్లులు మంజూరు చేయకపోవడంతో కాంట్రాక్టర్లు అప్పులు చేసి నిర్మాణాలు సగం వరకు చేసి వదిలేశారు. మేము వదిలేసిన పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నాం. ఇంకొక విషయాన్ని పరిగణలోకి తీసుకోవాల్సింది ఏమిటంటే.. ప్రభుత్వ మంజూరు లేకపోయినా శంకుస్థాపన చేసి, వదిలేశారు. తిరిగి ఆ పనులను పూర్తి చేయాలని ఆలోచనతో కొత్తగా మంజూరు కోసం ప్రయత్నం చేస్తే ఇంతకుముందే అయినట్టు రికార్డులో చూపిస్తుంది . ప్రొసీడింగ్స్ ఇచ్చేసి సాంకేతికంగా అనుమతులు లేకుండా ఫైనాన్షియల్ అనుమతులు లేకుండా చేశారు. మా ముఖ్యమంత్రి, మంత్రులు గాని స్పష్టంగా చెబుతున్నారు. రాష్ట్రంలో కేవలం ఎనిమిది లక్షల కోట్ల అప్పు మాత్రమే కాదు, ప్రతి డిపార్ట్మెంట్, ప్రతి వ్యవస్థను, ప్రతి సిస్టంను భ్రష్టు పట్టించారు. భ్రష్టు పట్టించిన విధానాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకే మాకు ఇంత సమయం పట్టింది. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి నియోజకవర్గానికి రూ.500 కోట్లు నుంచి రూ.1000 కోట్ల వరకు ప్రొసీడింగ్స్ ఇచ్చేసి కొబ్బరికాయలు కొట్టుకుంటూ పోయారు. టెండరింగ్ లేదు, ప్రాసెసింగ్ లేదు, సాంకేతిక అనుమతులు లేవు, ఇలా అన్నీ కూడా అస్తవ్యస్తంగా తయారు చేశారు.ఇన్ పాముల గ్రామంలో పురాతన శివాలయం ఉంది. కింది నుంచి పై వరకు కోటి రూ.50 లక్షలతో రోడ్డు నిర్మిస్తామని, గట్టు పైన రూ.5 కోట్లతో గుడి నిర్మాణం చేపడతామని, శంకుస్థాపన చేశారు. ఎక్కడ కూడా ప్రొసీడింగ్స్ లేవు, అనుమతులు లేవు, ఆ పనిని ఏం చేయాలన్న ? చేసే పరిస్థితి లేదు. చూశారా నేను చేసిన పనిని పూర్తి చేయలేదు అపవాదం మా మీద వేసేందుకు సిద్ధంగా ఉన్నారు.రామన్నపేట నకిరేకల్లో జూనియర్ కళాశాలకు సొంత భవనం ఉంది.

# కార్యాలయంలోని అధికారుల చేతివాటం

**గద్వాల- నవభూమి,:**ఆ కార్యాలయంలో ఏ పనైనా.. సరే.. పైసలు పెట్టనిదే కాదుపైకం చెల్లిస్తేనేఏ ఫైల్ అయినా కదిలేది..అన్న చందగా ఆ కార్యాలయంలో వ్యవహారాలు నడుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా నుంచి కూత వేటు దూరంలో ఉన్న ధరూర్ మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో పనిచేయాలంటే.. పైసలు తడపనిదే%ౌ% అధికారులు ఏ ఫైల్ ముట్టరని తెలిసింది.అయితే ఈ మధ్యనే కొందరు రైతులు తమ వ్యవసాయ భూమికి సంబంధించి గత పాత వివరాలు సేకరించేందుకు కార్యాలయ అధికారికి దరఖాస్తు చేసుకున్నారు. అధికారి అనుమతి అనంతరం పాత వివరాల రికార్డ్ల ద్వారా సమాచారం సేకరించేందుకు రికార్డ్ రూం వెళ్లగా%ౌ%తమకు పైకం చెల్లిస్తేనే%ౌ%మీ పని త్వరగా అయిపోతుంది. లేదంటే కొంత సమయం పడుతుందని ప్రజలకు నిర్మోహమాటంగా చెప్పినట్లు సమాచారం. అలానే కుల, ఆదాయం ధ్రువీకరణ పత్రాల వ్యవహారంలో కూడా ఇదేతీరు ఉన్నట్లు బాహాటంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిత్యం రూ.వేలల్లో..ప్రభుత్వం అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తామని ప్రకటించింది. ఇదే అదునుగా భావించిన కార్యాలయ అధికారులు తమ జేబుకు పని చెప్పారు. రేషన్ కార్డు కావాలంటే రూ.200 నుంచి రూ.500 వరకు వసూలు, అలాగే పాత రేషన్ కార్డుల నుంచి పేరు తొలగించాలంటే రూ.100 నుంచి రూ.200 ప్రజల నుంచి వసూలు చేస్తున్నట్లు తెలిసింది. రేషన్ కార్డులు సరిచేసే అపరేటర్ రోజు ఆదాయం రూ.5వేల నుంచి రూ.10వేలవరకు ఉంటుందని కార్యాలయ సిబ్బం ది చర్చించుకుంటున్నారు.కార్యాలయానికి సంబంధించి ప్రతిరోజూ అందరి అధికారులు రూ. 30వేల నుంచి రూ.80వేల వరకు ప్రజల నుంచి వసూలు చేస్తున్నట్లు మండల కేంద్రంలో పుకార్లు షికా ర్లు చేస్తున్నాయి. అలానే కార్యాలయంలో పైరవీకారుల వ్యవహారాలు కూడా అదే స్థాయిలో పైరవీలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైరవీకారులు తెచ్చే పంచాయితీలు అన్ని కూడా రూ. లక్షలతో కూ డిన వ్యవహారాలు వస్తున్నట్లు తెలిసిం ది. వాటిని సెటిల్ చేస్తే అదే తరహాల్లో లక్షల్లో అధికారులకు ముట్టచెబుతు న్నట్లు పెద్దమొత్తంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ ఒక్క చోటే కాదు జిల్లా లోని పలు కార్యాలయాల్లో ఇదే తంతు ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారుల దోపిడీకి కార్యాలయానికి రావాలంటే సామాన్య ప్రజలు జంకుతున్నారు.పని చేయించుకోండి.. డబ్బులు ఇవ్వొద్దుకార్యాలయం సిబ్బందికి మీ పని చేయడానికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. కార్యాలయంలో ఏ అధికారి అయినా డబ్బుల కోసం ఇబ్బంది పెడితే.. తన దృష్టికి తీసుకొస్తే తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటాం. ఈ మధ్యనే రికార్డ్ల వ్యవహారానికి సంబంధించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి మరోమారు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించాను. బాధితులు నన్ను ఆశ్రయిస్తే వారికి న్యాయం చేస్తాం

# అత్యవసర రోగులకు ప్రాణసంకటం

**వరంగల్-నవభూమి:**వరంగల్ నగరాన్ని హెల్త్ సిటీగా అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్ ప్రభు త్వం పని చేస్తే.. కాంగ్రెస్ సర్కారు హయాంలో దీనికి విరుద్ధంగా జరుగుతున్నది. పేదలకు పెద్ద దిక్కుగా ఉన్న వరంగల్లోని మహాత్మాగాంధీ మెమోరియల్ (ఎంజీఎం) హాస్పిటల్లో వైద్యం అందడంలేదు. అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేక రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. వైద్య సేవలకు ఎప్పటికప్పుడు అవసరమయ్యే వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పించడంలేదు. ఎంజీఎంలో కరెంటు సరఫరా వ్యవస్థ అస్తవ్యస్థంగా మారింది. దీంతో అత్యవసర వైద్య సేవలకు అవసరమైన పరికరాలను వినియోగించే పరిస్థితి ఉండడం లేదు.జనరేటర్ల వ్యవస్థ సైతం అంతంత మాత్రంగానే ఉన్నది. ఐసీయూ, ఆర్ఐసీయూ, గుండె జబ్బులు, ఆపరేషన్ థియేటర్, పిల్లల వార్డుల్లో వెంటిలేటర్లపై ఉండే రోగుల ప్రాణాలకు భరోసా లేకుండా పోతున్నది. పైగా యంత్రాలు, పరికరాలు కూడా అందుబాటులో ఉండడం లేదు. రేడియాలజీ విభాగంలో డిజిటల్ ఎక్స్రే యంత్రం సరిగా పని చేయడంలేదు. అత్యవసర విభాగంలో వినియోగించే మిషన్ పరిస్థితి కూడా ఇలాగే ఉన్నది. గుండె స్థితిని అంచనా వేసే ఈసీజీ యంత్రాలు అందుబాటులో లేవు. రోగ నిర్ధారణ కోసం వినియోగించే కెమికల్స్కు కూడా కొరత ఉన్నది.మందుల సరఫరా అంతంతేవైద్య సేవల్లో కీలకమైన మందులు కూడా ఎంజీఎంకు సక్రమంగా సరఫరా కావడం లేదు. రోగులకు అవసరమైన మందులకు ఎప్పుడూ కొరత ఉంటుండగా, అనవసరమైనవి మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. సెంట్రల్ డ్రగ్ సెంటర్ నుంచి ఎంజీఎంకు మందులు రవాణా చేసే వాహనాలు కూడా తరచూ మరమ్మతుకు గురవుతున్నాయి. మందులను రోజూ కాకుండా వాహనాలు సరిగా ఉన్నప్పుడే తీసుకొస్తున్నారు.అత్యవసరంలో వినియోగించే నాలుగు అంబులెన్స్ల్లో




ఒకటి మాత్రమే అంతంత మాత్రంగా పని చేస్తున్నది. పేద రోగులు ఎంజీఎంకు వచ్చేందుకు ప్రైవేట్ అంబులెన్స్లపై ఆధారపడాల్సి వస్తున్నది. అత్యవసర పరిస్థితి, ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలున్న వారికి ఐసీయూ, ఇతర ప్రత్యేక వ్యవస్థలున్న ప్రాంతంలోనే చికిత్స అందిస్తారు. ఎంజీఎంలో ఇలాంటి ప్రత్యేక వ్యవస్థలు సరిగా లేవు. ఏసీలతో పాటు ఫ్యాన్లు సైతం పని చేయడంలేదు. రోగులు ఇంటి నుంచి ఫ్యాన్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది.పనిచేయని ఫ్రీజర్లు..ఎంజీఎం మార్చురీ విభాగంలో ఫ్రీజర్లు పని చేయక మృతదేహాలు ఒక్క రోజులోనే చెడిపోతున్నాయి. కొన్ని సందర్భాల్లో మృతదేహాలను వారాల తరబడి మార్చురీలోనే ఉంచాల్సి ఉంటుంది. పోలీసు విచారణ, ఇతర అధికార ప్రక్రియ పూర్తయిన తర్వాతే బంధువులకు అప్పగించాలి. గుర్తు తెలియని మృతదేహాలను మూడు రోజుల పాటు భద్రపరుస్తారు.ఫ్రీజర్లు, ఏసీలు పనిచేయకపోవడంతో అంతిమ సంస్కారాలకు ముందే మృతదేహాలు పాడైపోతున్నాయి. ఇలాంటి స్థితిలో మృతదేహాలను గుర్తించేందుకు బంధువులు ఇబ్బంది పడుతున్నారు.

# మిర్యాలగూడలో 'బద్మాషులు' సందడి






**మిర్యాలగూడ నవభూమి, మే 31:-** మిర్యాలగూడ పట్టణంలో శనివారం బద్మాషులు సినిమా చిత్ర బృందం సందడిచేసింది. పట్టణంలోని రాఘవ థియేటర్ వద్ద ప్రేక్షకులతో ముచ్చటించారు.తొలుత స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తో కలసి జూన్ 6న విడుదల కాబోతున్న బద్మాషులు సినిమా బ్రోచర్లను విడుదల చేశారు. కథానాయకులు చింతల మహేష్, విద్యాసాగర్ కారంపూరి, మురళీధర్ గౌడ్, దర్శకుడు శంకర్ చేగూరిలు సినిమాలోని సంభాషణలను చెప్పి ప్రేక్షకులను కొంతసేపు అలరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్మాషులు సినిమా ప్రోమోషల్ సాంగ్ జిందగీ బిలాలే సాంగ్ విడుదల చేశామని, సాంగ్ సినిమా టీజర్ కు మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్లో నటించిన చిత్రం బద్మాషులు శంకర్ చేగూరి దర్శకత్వంలో బి.బాలకృష్ణ, ఇ.రామశంకర్ నిర్మించారన్నారు. మన ఊరి కథ అనే విధంగా చిత్రంలో పాత్రలు చాలా సహజంగా ఉంటాయని డైరెక్టర్ శంకర్ చేగూరి అన్నారు. వంద శాతం జనాలను 2 గంటలు నవ్వించాలనే ఉద్దేశ్యంతో బద్మాషులు చిత్రాన్ని జూన్ 6న థియేటర్లో చూసి ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరారు. కథానాయకుడిగా నటించిన మహేష్ చింతల ఇదే నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలానికి చెందిన వ్యక్తి కావడం, అతను మిర్యాలగూడలోనే విద్యాభ్యాసం చేయడంతో మిత్రులంతా మహేష్ ను ఘనంగా సన్మానించారు. సినిమా విజయవంతమై మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

# అంగన్వాడీ టీచర్ల, హెల్పర్ల రిటైర్మెంట్ వయసు పెంపు పట్ల సిఐటియు నేతలు గౌతంరెడ్డి, పార్వతి హర్షం

**మిర్యాలగూడ నవభూమి మే 31:-** అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి, నాయకులు టి. అరుణ, నాగమణి, హెల్పర్ యదాబయిలు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. అలాగే అంగన్వాడీ టీచర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు, హెల్పర్లకు రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచిందనీ హర్షణీయమన్నారు. 60 ఏళ్లు దాటి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ (విఆర్ఎస్)తీసుకునే టీచర్లు, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తిస్తాయని పేర్కొన్నారు. దీంతో 70వేల మందికి ప్రయోజనం కలగనుందన్నారు.